క్లుప్తంగా

కేటీఆర్‌ను కలిసిన చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



కేటీఆర్‌తో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను శుక్రవారం రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కలిశారు. రైతులు ధాన్యాన్ని ఎక్కడ అమ్మినా కూడా మద్దతు ధరతోపాటు బోనస్ ఇచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కేటీఆర్‌ను కోరారు.

ఆదర్శ రైతుల మండల కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన ఆదర్శ రైతుల కమిటీ

చింతపల్లి : ఆదర్శ రైతుల మండల నూతన కమిటీని శుక్రవారం చింతపల్లి పట్టణ కేంద్రంలో రైతు వేదిక వద్ద ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పడగంటి మదర్, ఉపాధ్యక్షులు కదారి మల్లయ్య,యామని కృష్ణారెడ్డి, చింతకుంట నరసింహ, ప్రధాన కార్యదర్శులుగా పోతిరెడ్డి వెంకటరెడ్డి, రమావత్ ముత్యం సహాయ కార్యదర్శులుగా ఎల్లంకి రాధా కిషన్, సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా ఆదిత్యని భాస్కర్ శర్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వీరితోపాటు ఏడుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

హిందూ చైతన్య యాత్రకు స్వాగతం



చైతన్య యాత్రకు స్వాగతం పలుకుతున్న శివమాలధారులు

త్రిపురారం : కార్తీకమాసోత్సవంలో భాగంగా నార్కట్‌పల్లి మండలంలోని చెరువుగట్టు ఆలయంలో ధర్మజాగరణ సమితి – తెలంగాణ ఆధ్వర్యంలో చేపట్టిన హిందూ చైతన్య యాత్ర శుక్రవారం త్రిపురారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ యాత్రకు శివమాలధారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సాగర్ రోడ్డులో మండల కేంద్రంలో ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : డిసెంబర్ 2,3,4 తేదీల్లో మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని రాయినిపాలెంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకన్న, వెంకన్న, లక్ష్మయ్య, రావు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



విద్యార్థులను అభినందిస్తున్న ఎన్‌వీటి, ఉపాధ్యాయులు

దేవరకొండ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ అన్నారు. ఇటీవల నిర్వహించిన అండర్–14 కబడ్డీ పోటీల్లో దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఆయన సత్కరించి మాట్లాడారు. నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులకు, విద్యార్థులకు స్పోర్ట్స్ అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజ్‌కుమార్‌రెడ్డి, సురేష్, భాస్కర్, భాస్కర్‌రెడ్డి, వేణు, అన్వర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు



కొండమల్లేపల్లి : కార్తీక దీపారాధన చేస్తున్న భక్తులు



నాగార్జునసాగర్ : హిల్‌కాలనీలోని ఆలయంలో వ్రతాలు చేస్తున్న భక్తులు



మిర్యాలగూడ : జ్వాలా తోరణం వెలిగిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తులు శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని వాడపల్లిలోని శ్రీ మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. అన్ని శివాలయాల్లో మహిళలు దీపాలు వెలిగించారు. పలు చోట్ల శివలింగాభిషేకం చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



హాలియా : కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు



పెద్దవూర : ఆలయంలో ప్రమిదలు వెలిగిస్తున్న మహిళలు



వేములపల్లి : మాడుగులపల్లిలో..



మిర్యాలగూడ : ఆలయం వద్ద కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు



పెద్దవూర : బట్టుగూడెం శివాలయంలో ప్రమిదలు వెలిగిస్తున్న ఎస్‌ఐ వీరబాబు దంపతులు



మిర్యాలగూడ టౌన్ : కన్యకాపరమేశ్వరీ ఆలయంలో జ్వాలా తోరణం వెలిగిస్తున్న చైర్మన్ భార్గవ్



మిర్యాలగూడ : వాడపల్లి శ్రీ మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి ఆలయం వద్ద బారులుదీరిన భక్తులు



అడవిదేవులపల్లి : బౌద్ధమ ఆలయంలో..



డిండి : సాయిమందిరంలో పూజలు చేస్తున్న భక్తులు

‘ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన ప్రభుత్వం’

వేములపల్లి (మాడుగులపల్లి) : ప్రజా సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని మాడుగులపల్లి సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని పాములపాడు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఊరకొండ శ్రీనివాస్, ఐతగాని విష్ణుమూర్తి, మమత, రవీందర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, లింగయ్య, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని వద్దిపట్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 17న నల్లగొండ రివర్ నిమ్స్ ఆస్పత్రి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రివర్ నిమ్స్ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

వేములపల్లి : మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామానికి చెందిన కారింగు వెంకన్న చిన్న కుమార్తె ఆర్థిక ఇబ్బందులతో చదువుకోలేకపోతున్నందున ఆమెకు రూ.5వేలను శ్రీ సోమేశ్వర ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో శివాలయ కమిటీ అధ్యక్షుడు గజ్జి మధుసూదన్ అమృతవల్లి దంపతులు అందజేశారు. భవిష్యత్‌లో విద్యార్థిని చదువుల కోసం అండగా ఉంటామని హామీఇచ్చారు.

సీపీఎం మండల కార్యదర్శిగా దైద శ్రీను



త్రిపురారం : సీపీఎం త్రిపురారం మండల కార్యదర్శిగా పట్టణానికి చెందిన దైద శ్రీను ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఆ పార్టీ మండల మహాసభలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా కోప్పు వెంకన్న, గోగుల ఇద్దయ్య, చందనబోయిన రామచంద్రు, చందనబోయిన అంజయ్య, వల్లపు వెంకటయ్య, రెమిడాల రాములు, దైద జానకమ్మ, షేక్ జాని, అన్నెపాల వెంకటయ్య, నల్లగోండ నర్సిరెడ్డి ఎన్నికయ్యారు.

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

• దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : రాష్ట్రంలోని ప్రతి గిరిజన తాండా, ఆవాసాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని బంజారా భవన్‌లో భగవాన్ బిర్సాముండా 150వ జయంతి, గిరిజన గౌరవ దినోత్సవ సమారోహం సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ నూతనంగా ప్రారంభించిన దర్తీ ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్' అనే కొత్త పథకం ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ పథకం ద్వారా సరైన వసతులు లేని నివాస ప్రాంతంలో ఉంటున్న గిరిజనులకు రహదారుల నిర్మాణం, నీటి సౌకర్యం, ఆరోగ్యం, విద్య, టెలికాం, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకంలో భాగంగా జిల్లాలో 52గిరిజన గ్రామాలు, తండాలను ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు.అంతకు ముందు భగవాన్ బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్, ప్రత్యేక అధికారి ప్రియాంక, ఆర్డీఓ రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, బిక్కు నాయక్, పార్వతిచందునాయక్, బద్యా నాయక్, కృష్ణయ్య, లచ్చిరాంనాయక్, పాపానాయక్, భరత్, కొర్ర రాంసింగ్, కిన్నెర హరికృష్ణ పాల్గొన్నారు.



బిర్సాముండా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..

స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సాముండా జయంతిని శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల డివిజన్ నాయకులు వెంకటయ్య ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిర్సాముండా స్వాతంత్ర్య పోరాటంలో ముందుండి తన పాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కరాచారి, సైదులు, వెంకటాచారి, కిషన్‌లాల్, లక్ష్మయ్య, వెంకటేష్, అంజయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థినికి ఎస్పీ అభినందన

మిర్యాలగూడ : ఈనెల 8 నుంచి 12 వరకు మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీల్లో అండర్–14 విభాగంలో పట్టణంలోని ఎస్ఆర్ డీజీ పాఠశాల విద్యార్థి జునేర కుల్సుమ్ బంగారు పతకం సాధించింది. నల్లగొండ జిల్లాకు జాతీయ స్థాయి బంగారు పతకం సాధించిన మొట్టమొదటి బాలిక జునేరా కుల్సుమ్. ఈ సందర్భంగా పతకం సాధించిన జునేరా కుల్సుమ్‌ను జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, చీఫ్ జోనల్ మనోజ్, శ్రీధర్, డీజీఎం జి.లక్ష్మణ్‌రావు, జోనల్ ఇన్‌చార్జి సురేష్, క్రాంతి, ప్రిన్సిపాల్ జాని, ఉపాధ్యాయులు, కోచ్ యూసుఫ్‌కమాల్‌లు ఉన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న ఎస్పీ శరత్‌చంద్రపవార్

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

వేములపల్లి : రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోని ప్రభుత్వ మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ పొందాలని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఐకేపీ కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ధాన్యం విక్రయించడానికి వచ్చే రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు వచ్చిన ధాన్యాన్ని కాంటాలు వేయాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 51మంది రైతుల నుంచి సుమారు 1800 క్వింటాళ్ల దొడ్డురకం ధాన్యాన్ని కొనుగోలు చేయగా ఆ ధాన్యానికి సంబంధించిన సుమారు రూ.41లక్షలను ఒకట్రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించుకునేందుకు వచ్చే సమయంలో తమ పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలను నిర్వాహకులకు అందజేసినట్లయితే నగదు చెల్లింపులో జాప్యం ఉండదన్నారు. కాగా రైతులు కాంటాలు వేసిన ధాన్యాన్ని తరలించేందుకు సకాలంలో లారీలు రావడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట డీటీసీఎస్ జావిద్, ఏపీఎం నిజామొద్దిన్, సీసీ రమణయ్య ఉన్నారు.



ఆమనగల్లు ఐకేపీ కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్

లచ్చయ్య మృతి సీపీఎంకు తీరని లోటు

మిర్యాలగూడ అర్బన్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పెద్దారపు లచ్చయ్య కీలక భూమిక పోషించారని, లోటని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందిన పెద్దారపు లచ్చయ్య (99) శుక్రవారం మృతిచెందారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి లచ్చయ్య మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిజాంకు వ్యతిరేకంగా జరిగిన ప్రజాపోరాటంలో తనవంతు పాత్ర పోషించారని, భూమి, భుక్తి కోసం నిర్వహించిన ఆనాటి రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి రజాకార్లకు సవాలు విసిరారని కొనియాడారు. లచ్చయ్య మృతి సీపీఎంకు తీరని ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, నాయకులు జగదీష్‌చంద్ర, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, కృష్ణయ్య, పరశురాములు, వెంకటయ్య, సైదులు, శ్రీనివాస్, గోపి, బాలాజీ పాల్గొన్నారు.



లచ్చయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

ఘనంగా అయ్యప్పస్వామి విగ్రహానికి అభిషేకం



బట్టుగూడెం అయ్యప్ప దేవాలయంలో అభిషేకం చేస్తున్న భక్తులు

పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం గ్రామంలో కొలువై ఉన్న ఇష్టకామేశ్వర సహిత అయ్యప్ప, ఆంజనేయ దేవాలయాల సముదాయంలో శుక్రవారం అయ్యప్ప స్వామికి ఘనంగా అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాంత్రిక గురుస్వామి రామారావు, ఆలయ ప్రధాన పూజారి సూరిభట్ల అనంతశర్మల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మూల విరాట్‌కు తేనే, పాలు, పంచాదార, నెయ్యి, పండ్లు, పెరుగు, కొబ్బరినీళ్లు, పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అయ్యప్పను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి అభిషేకంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరెడ్డి, విజయారెడ్డి, గురుస్వాములు శంకర్, సైదిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీరాములు, లింగారెడ్డి, నక్కల విజయేందర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, సన్నీ, సతీష్‌రెడ్డి, కొండల్, అశోక్, మహేందర్‌రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

పొరపాట్లకు తావు లేకుండా సర్వే చేయాలి

దేవరకొండ : ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించాలని రాష్ట్ర పరిశీలకులు రవిచంద్ర అన్నారు. శుక్రవారం దేవరకొండ మండల పరిధిలోని కట్టకొమ్ముతండా, మున్సిపాల్టీ పరిధిలోని రెండో వార్డులో కొనసాగుతున్న ఇంటింటి సర్వేను ఆయన స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు .ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు ప్రజల నుంచి వివరాలు సేకరిస్తున్న విధానం, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తుతున్నాయా అంటూ పలు విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కచ్చితమైన సమాచారాన్ని మాత్రమే నమోదు చేయాలని ఆయన వారికి సూచించారు. ఎన్యుమరేటర్లు పూర్తి చేసిన ఫారాలను ఎక్కడ...ఎలా భద్రపరుస్తున్నారో ఆయన స్థానిక అధికారులను ఆరా తీశారు. ఆయన వెంట జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వరరావు, ఆర్డీఓ రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ నర్సింహ, తహసీల్దార్ సంతోష్‌కిరణ్, ఎంపీడీఓ డానియల్, కమిషనర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



కట్టకొమ్ముతండాలో సర్వే గురించి ప్రజల అభిప్రాయం తెలుసుకుంటున్న రవిచంద్ర

23న నల్లగొండలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న కొండేటి మల్లయ్య

మిర్యాలగూడ టౌన్ : నల్లగొండ పట్టణంలో ఈనెల 23న మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య కోరారు. శుక్రవారం స్థానిక ఎన్ఎస్‌పీ అతిథి గృహంలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. పార్టీలకు అతీతతంగా మాదిగలు ఏకం కావాలన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలయ్యేంత వరకు రాజీలేని పోరాటా లకు మాదిగలు సిద్ధం కావాలన్నారు. 23న నిర్వహించే ఆత్మీయ సమ్మేలన సదస్సును విజయవంతం చేయాలని అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నేతలు దైద సత్యం మాదిగ, అంజన్న, సైదులు, చింతలపాటి శ్రీరాములు, వెంకన్న, రమేష్, మచ్చ ఏడుకొండలు, రాము, కోట విజయ్‌కుమార్, సైదులు, రాజు, కృపయ్య, ఇజ్రాయిల్, సోముసుందర్, సురేష, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ ఫలాలను తప్పదోవ పట్టిస్తే ఊరుకోం



పెద్దవూర : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు



త్రిపురారం : పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాల మహానాడు సభ్యులు

త్రిపురారం : రిజర్వేషన్ ఫలాలను తప్పుదోవ పట్టిస్తే ఊరుకునేదిలేదని మాల మహానాడు రాష్ట్ర నాయకులు డాల్ నర్సింహ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాల మహానాడు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 23న నల్లగొండ జిల్లా కేంద్రంలో జూలకంటి ఇంద్రా రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమ పోస్టర్ ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాల మహనాడు జిల్లా కార్యదర్శి బైరం కృష్ణ, త్రిపురారం మండల అధ్యక్షుడు డాల్ రామకృష్ణ, నాయకులు మైసయ్య, బైరం శ్రీను, మద్దెల శ్రీను, చింతకుంట్ల కృష్ణయ్య పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ

పెద్దవూర: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన నల్లగొండలోని జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన భారీ బహిరంగ సభ పోస్టర్లను శుక్రవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కన్వీనర్ మద్దూరి శ్రీను మాట్లాడుతూ మాలలను దోపిడీ దారులుగా నిందలు వేస్తున్న తెలుగు రాష్ట్రాల నాయకులకు తగిన సమయంలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కో–కన్వీనర్ మద్దూరి సతీష్‌కుమార్, నాయకులు రాములు, బిక్షం, లచ్చయ్య, సైదులు, చంద్రయ్య, సాయి, వజ్రమ్మ, పాపయ్య, మణ, నిర్మల, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.